క్లుప్తంగా

నూతన వధూవరులకు ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: పేద జంట వివాహం జరిపించడం అంటే దేవుడి కల్యాణం చేసినట్లేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్‌లో టీమ్ 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పేద జంట వివాహానికి కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో కలిసి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. వివాహం చేసే స్తోమత లేని వారు టీమ్ 8ను ఆశ్రయిస్తే వివాహ ఖర్చులు మొత్తం భరించి వివాహం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ 8 సభ్యులు నాగేశ్వరరావు, కాశీనాథ్, వాసు, సుబ్బయ్య, పుల్లయ్య, సంతోష్, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సింపోజియాలతో సృజనాత్మకత



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉస్మానియా యూనివర్సిటీ: సింపోజియాలతో ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ప్రొ.చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం ఈసీఈ విభాగంలో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సింపోజియానికి హాజరై సావనీర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొ.రామకృష్ణ, డా.నవీన్, స్టూడెంట్ కోఆర్డినేటర్ రుత్విక్‌రెడ్డి, సి.అభిచందన పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పరీక్షలను అడ్డుకుంటాం

ఉస్మానియా యూనివర్సిటీ: పాత వారిని తొలగించకుండా టీఎస్‌పీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తే అడ్డుకుంటామని ఓయూ విద్యార్థులు హెచ్చరించారు. శుక్రవారం ఓయూ క్యాంపస్ నుంచి టీఎస్ జాక్, బీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్‌భవన్ ర్యాలీని పోలీసులు అడ్డుకొని విద్యార్థి నేతలు వేల్పుల సంజయ్, కొత్తపల్లి తిరుపతి, పులిగంటి వేణుగోపాల్ అరెస్ట్ చేశారు.

ఆకలి తీర్చడం అభినందనీయం

సనత్‌నగర్: శ్రీనివాస సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది ఆకలి తీరుస్తూ స్ఫూర్తి నింపుతున్నారని బల్కంపేట ఎల్లమ్మ-పోచమ్మ దేవస్థానం ఈఓ ఎస్.అన్నపూర్ణ అన్నారు. బీకేగూడ పార్కు వద్ద కొనసాగుతున్న మధ్యాహ్న మిత భోజన కార్యక్రమంలో శుక్రవారం ఆమె దాతగా వ్యవహరించారు. అన్నపూర్ణ దంపతులతో పాటు డాక్టర్ పుణిత, భాను-శివరావు దంపతులు సైతం దాతలుగా ముందుకు వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి యేటా వేసవిలో క్రమం తప్పకుండా రెండు నెలల పాటు అన్నార్తుల ఆకలి తీర్చడంలో వయోధికుల కృషి ఎనలేనిదన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి శ్రీనివాస సమాజ సేవా సమితి తరుపున మధ్యాహ్న మిత భోజన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ట్రస్టీ పార్థసారధి, కృష్ణారెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్



ఆల్విన్‌కాలనీ: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి గుర్తుతెలియని వ్యక్తి హల్‌చల్ చేశాడు. ఈ ఘటన కూకట్‌పల్లి సర్కిల్ ఆస్‌బెస్టాస్ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కడంతో షాక్ కొట్టి వెంటనే కింద పడిపోయాడు. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరలో లో ఓల్టేజ్ వస్తున్న కారణంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అదనంగా ఏర్పాటు చేశారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు ఎవరూ, ఏమిటి అని ప్రశ్నించినా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అంతకు ముందు రాత్రి పాపారాయుడునగర్‌లో ఇంటి ముందు హల్‌చల్ చేయటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మతిస్థిమితం లేని వ్యక్తి అని పోలీసులు వదిలేసి వెళ్లారు. తిరిగి ఉదయం ఆస్‌బెస్టాస్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి హల్‌చల్ చేయటంలో పోలీసులు చుట్టు పక్కల ఆరా తీసినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదరన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహోన్నత ఆధ్యాత్మిక క్షేత్రంగా

ఉదాసీన్ మఠం

- ఆధ్యాత్మిక నిర్మాణాలకు వేదికైన కూకట్‌పల్లి
- నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రఘు మునీజీ, రామకృష్ణ, ఎమ్మెల్యే మాధవరం



వివిధ మఠాధిపతులతో ముచ్చటిస్తున్న చిన్న జీయర్‌స్వామి



ఉదాసీన్ మఠం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రానికి శంకుస్థాపన చేసిన మహంత్ రఘుమునీజీ, రామకృష్ణ దంపతులు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు





ఉదాసీన్ మఠం హైదరాబాద్ నిర్వాహకులు రామకృష్ణకు చిరుకానుక అందజేస్తున్న రఘుమునీజీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ఉదాసీన్ మఠంలో అంతర్జాతీయ ప్రమాణాలతో శాంతినివాస్, వేద పాఠశాల, గోశాల, విద్యా కేంద్రం, వైద్య కేంద్రం, యోగాశాలలను నిర్మించనున్నారు. ఈ నిర్మాణ పనులకు శుక్రవారం ఉదాసీన్ మఠం అధ్యక్షుడు మహంత్ రఘు మునీజీ భూమిపూజ చేశారు. మఠం హైదరాబాద్ నిర్వాహకులు రామకృష్ణ దంపతులు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ఉదాసీన్ మఠం అనేది దేశ విదేశాల్లో పూజనీయమైన ఆధ్యాత్మిక కేంద్రమని అన్నారు. ఉదాసీన్ మఠం వారు గల్ఫ్ కార్పొరేషన్ సంస్థకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం న్యాయపోరాటం చేసిందన్నారు.

◆ ఉదాసీన్ మఠానికి భూములు అందించాలంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో కూకట్‌పల్లి సమీపంలో 540 ఎకరాల భూమి ఉదాసీన్ మఠం సొంతమయ్యిందన్నారు. ఈ భూముల్లో చేపట్టే నిర్మాణాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అంతేకాకుండా అత్యద్భుత ఆధ్యాత్మిక కట్టడాల చుట్టూ వాకింగ్ ట్రాక్, నిత్యం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు ఇక్కడ జరుగుతాయని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలోని మహోన్నత ఆధ్యాత్మిక క్షేత్రంగా ఉదాసీన్ మఠం కూకట్‌పల్లి విలసిల్లనుందని అన్నారు .ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చినజీయర్ స్వామిజీ విచ్చేశారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతనగర్‌లో తలెత్తిన మంజీర పైపులైన్ లీకేజీ పనులు, కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను వాటర్ బోర్డు అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా మరమ్మతుల పూర్తి చేయాలన్నారు. నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంకా ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉంటే మరమ్మతులు చేపట్టాలన్నారు. నీటి సమస్య తలెత్తకుండా క్రింది స్థాయి సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. అవిధంగా ప్రతికాలనీ, బస్తీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, లైన్‌మెన్ సునీల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సమతానగర్‌లో మంజీర పైపులైన్ లీకేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

‘పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం’ను సద్వినియోగం చేసుకోండి



సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆశానగర్‌వాసులు

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ పరిధిలోని ఆశానగర్‌లో పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం జరిగింది. శుక్రవారం అన్ని శాఖల అధికారులతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశాన్ని ఆశానగర్, ఛత్రపతి శివాజీనగర్, మహంకాళినగర్, శంషీగూడ, మహంకాళినగర్ కాలనీలలోని సమస్యలను తెలుసుకోవడానికి ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సుమారు 15 డిపార్టుమెంట్‌లకు చెందిన అధికారులు ఒకే వేదికను పంచుకున్నట్లు తెలిపారు. కాలనీలోని సమస్యలు అధికారులకు నేరుగా చెప్పుకొని పరిష్కరించుకోవాలని స్థానికులను కోరారు. సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షుడు కాశీనాథ్‌యాదవ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు వెంకట్‌నాయక్, దాతి రమేష్, అంజయ్యయాదవ్, ఎం. శ్రీనివాస్, వెంకటకృష్ణ, పి.మహేష్, పోశెట్టిగౌడ్, స్వరూపా, పద్మకుమారి, సూరిబాబు, లక్ష్మణ్, సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

యువత మానవ అక్రమరవాణాను అరికట్టాలి

ప్రిన్సిపల్ డా. అలివేలు మంగమ్మ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తున్న ప్రజ్వల సంస్థ ప్రతినిధులు

కూకట్‌పల్లి: మానవ అక్రమ రవాణా, వాణిజ్య పరమైన లైంగిక దోపిడీని అరికట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. అలివేలు మంగమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం కళాశాల మహిళా సాధికారితా విభాగం, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సాంకేతికతను ఉపయోగించుకొని మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుందో ఆమె విద్యార్థులకు వివరించారు. ప్రజ్వల సంస్థ ప్రతినిధులు బలరామకృష్ణ, చంద్రయ్యలు విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా పలు వీడియో క్లిప్పులు డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. భవిష్యత్‌లో తాము చేపట్టబోయే పలు కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. భవాని, మహిళా సాధికారతా విభాగం సమన్వయకర్త డా. కె. సుజాత, విజయలక్ష్మి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా దేవాలయాన్ని నిర్మించాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: శ్రీ అభయాంజనేయ వినాయక శివపార్వతుల ఆలయాన్ని ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా నిర్మించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. అంజయ్యనగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. దేవాలయ నిర్మాణానికి ముందుకొచ్చిన కమిటీకి భక్తులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ మక్కాల బలరాం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావు, భక్తులు పాల్గొన్నారు.



ఆలయ పునర్‌నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



దక్షా నగార్కర్ సందడి

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీలోని నెక్సాస్ హైదరాబాద్ మాల్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో శుక్రవారం వివో ఎస్90 స్మార్ట్‌ఫోన్‌ను రావణాసుర ఫేమ్ హీరోయిన్ దక్షా నగార్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో వివో కంపెనీ, బజాజ్ నిర్వాహకులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: లోధా సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సనత్‌నగర్ ఇండస్ట్రీయల్ ఏరియా, అల్లావుద్దీన్ కోఠి, లిక్కర్ కంపెనీ, డీఎస్‌ఎంకాలనీ, అశోక్‌కాలనీ, సనత్‌నగర్ మెయిన్‌రోడ్డు, సుభాష్‌నగర్, ఎస్‌ఆర్‌టీ పార్ట్, టీవీఎస్ షోరూం లేన్, మెథడిస్ట్ చర్చి లేన్, డీ-మార్ట్ ఎదురు ప్రాంతంలో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

గచ్చిబౌలి: చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. శుక్రవారం గచ్చిబౌలిలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. దర్గన్‌పల్లి, తాండూరు, వికారాబాద్ జిల్లాకు చెందిన దివాటే ప్రశాంత్ (23) గచ్చిబౌలిలోని ఐడీబీఐ క్యాంపస్‌లో ఆఫీస్‌బాయ్‌గా పని చేస్తున్నాడు. గొల్ల జనార్దన్ యాదవ్(25) గచ్చిబౌలిలోని ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్‌లో సూపర్‌వైజర్‌గా పని చేసి మానేశాడు. ఏప్రిల్ 27న రాత్రి 9 గంటల సమయంలో ఆదిభట్ల టీసీఎస్ ఐటీ ఉద్యోగిని ట్రిపుల్ ఐటీ జంక్షన్‌లో బస్సు దిగి డీఎల్‌ఎఫ్ సమీపంలో తను ఉండే హాస్టల్‌కు నడుచుకుంటూ వెళుతోంది. డీఎల్‌ఎఫ్ మొదటి గేట్ ఎదురుగా ఉన్న టీసీఎస్ సినర్జీపార్క్ గేట్ వద్ద కాపు కాచిన ప్రశాంత్ ఆమె మెడలోని గొలుసు లాక్కొని సమీపంలో ఉన్న జనార్దన్ యాదవ్ బైక్‌పై పరారయ్యారు. సీసీ పుటేజీలను పరిశీలించిన పోలీసులు నిందితులను, బైక్‌ను గుర్తించారు. గచ్చిబౌలిలో గురువారం వాహనాల తనిఖీలు చేస్తుండగా బైక్‌ను గుర్తించి ఇద్దరిని పట్టుకున్నారు. నిందితుల నుంచి రెండు సెల్‌ఫోన్లు, 8 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఒకరు లోన్ ఈఎంఐ కోసం, మరొకరు ఉద్యోగం లేక తాగుడుకు బానిసలుగా మారి చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడాలని నిర్ణయించుకున్నారని డీసీపీ తెలిపారు. క్రైం సిబ్బందికి రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో మాదాపూర్ అడిషనల్ కమిషనర్ నంద్యాల నర్సింహారెడ్డి, ఏసీపీ రఘునందన్‌రావు, సీఐ సురేష్, డీఐ రవీందర్, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని ఔదార్యం

సనత్‌నగర్: బస్సులో దొరికిన రూ.1.40 లక్షలు విలువైన ఐఫోన్-14 ఫ్రోను ఓ విద్యార్థిని పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకుంది. ఎస్సార్‌నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాలరాజ్ వివరాల ప్రకారం .. బంజారాహిల్స్‌కు చెందిన విద్యార్థిని ఐశ్వర్య తన ఐఫోన్-14 ఫ్రోను బస్సులో పోగొట్టుకుంది. అదే బస్సులో ప్రయాణించిన బోరబండకు చెందిన సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న ప్రణీతకు దొరకడంతో తన తండ్రి ద్వారా ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించింది. పోలీసులు బాధిత విద్యార్థిని తండ్రిని పిలిపించి ఫోన్ అప్పగించి ప్రణీతను అభినందించారు.

కాముని చెరువు కబ్జాపై మౌనమేలా?

మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు



కాముని చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు, కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్‌కు చెందిన కాముని చెరువును కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత కాలంగా కాముని చెరువును పూడుస్తూ కబ్జా చేస్తున్నారని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే కాముని చెరువు కబ్జాకు గురయ్యిందని వాపోయారు. స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్సలంతోనే ఈ కబ్జా జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఈ కబ్జా విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయాలి..

◆ కూకట్‌పల్లి బి-బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా కాముని చెరువు కబ్జాకు బాధ్యత వహించాలన్నారు. వెంటనే చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన స్థలాలపై వెంటనే ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయీద్ మిస్బా, సతీష్‌గౌడ్, మేకల రమేష్, ఇలియాస్, సుధాకర్‌రెడ్డి, పల్లవు వేణు, చోటా మోయిజ్, ఉదయ్‌రావు, నాగార్జున, గురుమూర్తి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ నూతన కమిటీ ఏర్పాటు



నూతన కమిటీ సభ్యులకు నియమాక పత్రాలను అందజేస్తున్న డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు డివిజన్ నూతన కమిటీ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి మల్లికార్జున్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి ఆయనతో పాటు సీనియర్ నాయకులు నల్లోల రాజేందర్, అయుబ్‌ఖాన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుపై చర్చించారు. ఉపాధ్యక్షులుగా తోకల వేంకటేశ్, శ్రీనివాస్‌తో పాటు మరో నాలుగురిని నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా శ్రీరాములు, కుమారస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్లుగా ఉదయ్, మమమ్మద్ అఖిల్ హమ్మద్, అబ్దుల్ కుద్దుస్, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాస్, శేఖర్, వినయ్‌గౌడ్, అమర్, కార్యదర్శులుగా శ్రీకాంత్‌గౌడ్, సాయికిరణ్, రంజిత్, సాయికుమార్, వెంకటపతి, రాము ముదిరాజుతో కలిపి 25 మందికి కమిటీలో స్థానం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షార్ఫుద్దన్, మోజీ, ఫీరోజ్, మహమ్మద్ అమ్జద్ అలీ, ఎండీ నజీర్, షారిఫ్, సాయి కిరణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

- బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు
- కాంగ్రెస్ వ్యాఖ్యలకు నిరసనగా హనుమాన్ చాలీసా పఠనం




కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రకటనపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు ఆధ్వర్యంలో నేతలు హనుమాన్ చాలీసా పఠించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... బజరంగ్‌దళ్‌పై కాంగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల మంది కొలిచే ఆంజనేయస్వామిని కించపరిచే విధంగా కాంగ్రెస్ కామెంట్లు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిఫలంగా కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిరసనలో బీజేపీ సీనియర్ నాయకుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో అర్చకులు, కమిటీ సభ్యులు



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: డివిజన్ పరిధిలోని భవానీనగర్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనులపండువగా జరిగింది.జగద్గురు డాక్టర్ శ్రీకాంతేంద్రస్వామి వారి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిసింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.